# 33. వివాహ విధానం

దైవప్రవక్త (స) ఇలా సెలవిచ్చారు: **النكاح من سنتي అన్‌నికాహు మిన్ సున్నతీ** "వివాహం నా విధానం."

ఆయన (స) ఇలా అన్నారు: **فَمَنْ رَغِبَ عَنْ سُنَّتِي فَلَيْسَ مِنِّي ఫమన్ రగిబ అన్ సున్నతీ ఫలైస మిన్నీ** "ఎవరయితే నా విధానాన్ని పాటించరో వారు నా అనుచర సంఘంలోని వారు కారు."

ఆయన (స) ఇంకా ఇలా ప్రవచించారు: తన భర్తను అత్యధికంగా ప్రేమించే, అధిక పిల్లల్ని కనే స్త్రీని వివాహమాడండి. నిశ్చయంగా నేను ప్రళయ దినాన నా అనుచర సంఘం అత్యధికంగా ఉండటం చూసి గర్వపడుతాను.

**ముస్లిం సోదరులారా..!**

ఈరోజు మనం ఒక శుభకర సమావేశంలో కూర్చోని ఉన్నాము. దీనిని వివాహ మహోత్సవ సమ్మేళనం అంటారు. ఇలాంటి శుభకార్యాలలో ఎంత అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొంటారో అంత మంచిది. ఎందుకంటే ఇది జీవితంలో ఒక మధుర ఘట్టం. అల్లాహ్ సన్నిధిలో వధూవరులను ఆశీర్వదించటానికి ఆ పవిత్ర బంధానికి సాక్షులుగా నిలువటానికి ఇది దోహద పడుతుంది. కాబట్టి అలాంటి శుభకార్యాలలో సంకల్పశుద్ధితో పాల్గొనటం శుభకరం, ఉత్తమం. వివాహంలో "పరస్పర ఆమోదం, అంగీకారం" చాలా ముఖ్యం. రెండు కుటుంబాల ఇష్టాలు ముఖ్యంగా వధువు ఇష్టం, సాక్షులుండటం, మెహర్ నిర్ణయించటం, ఇవీ వివాహం నెరవేరటానికి నిబంధనలు. వధువు అంగీకారాన్ని తెలుసుకోవటం చాలా ముఖ్యం. వధువును ఇలా ప్రశ్నించాలి:

"అమ్మా! నీ వివాహం ఫలానా వ్యక్తి కుమారుడైన ఫలానా వ్యక్తితో ఇంత మెహర్‌తో జరిపించటం జరుగుతుంది. ఇదంతా నీఇష్ట ప్రకారమే జరుగుతుందా? వధువు మౌనం వహిస్తే అదే ఆమె అంగీకారం. ఒకవేళ వధువు భర్త చనిపోయిన

teluguislam.net



స్త్రీ అయితే నోటితో తన అంగీకారాన్ని తెలుపటం ఉత్తమం.

వివాహం అయిన తరువాత ప్రసంగం ఇవ్వటం ప్రవక్త సంప్రదాయం.

ప్రసంగం అనంతరం ఖాజి గారు వరుని ముందు కాస్తా బిగ్గరగా నేను ఫలానా వ్యక్తి కూతురైన ఫలాన అమ్మాయిని, ఫలానా ఫలానా సాక్షులుగా ఫలానా వ్యక్తి పర్యవేక్షణలో ఇంత 'మహర్'కు ప్రతిగా నీ 'నికాహ్' (పవిత్ర వివాహబంధం)లో ఇస్తున్నాను. ఇది నీకు సమ్మతమేనా? అని అడుగుతారు. దానికి జవాబుగా వరుడు పెద్దగా అవును, నాకు సమ్మతమే నేను ఆమెను నా దాంపత్యంలోకి స్వీకరించాను" అని పలకాలి. ఆ తరువాత ఖాజీ గారు సభికులందరి సమక్షంలో వధూవరులకై ఈ పలుకులతో దుఆ చేయాలి. శుభాకాంక్షలు తెలుపాలి.

" بَارَكَ اللهُ لَكَ، وَبَارَكَ عَلَيْكَ، وَجَمَعَ بَيْنَكُمَا فِي خَيْرٍ

**బారకల్లాహు లక వ బారక అలైక వ జమఅ బైనకుమ ఫీ ఖైర్.**

వివాహంలో వరుడు వధువుకు మెహర్ చెల్లించటం విధి. మెహర్ వరుడు తన శక్తి, స్తోమతల ప్రకారం ఎంతైనా చెల్లించవచ్చు. వివాహం అనంతరం వెంటనే ఇవ్వటం ఉత్తమం.